# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-1 తేదిః 16.9.2014.

రైతులను తికమక పెట్టకుండా, గందరగోళానికి గురి చేయకుండా పంట రుణ మాఫీ పథకాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్నారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి బ్యాంకర్లతో పంట రుణ మాఫీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పంట రుణ మాఫీకి సంబంధించిన విధి విధానాలపై చర్చించారు. బ్యాంకర్ల అభిప్రాయాన్నీ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తమది ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వమని, ప్రజలకు మేలు చేయడానికే తప్ప వ్యతిరేకంగా పనిచేసే ప్రశ్నేలేదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామి మేరకు లక్ష రూపాయల వరకు పంట రుణ మాఫీ చేసి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో బ్యాంకులు అనేక షరతులు పెడుతున్నాయని, వాటన్నింటిపై కూడా తాను ఆర్‌బిఐ గవర్నర్ రఘునాథ్ రామన్‌తో మాట్లాడినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. తమ వద్ద రుణ మాఫీకి సంబంధించి ప్రాథమింకంగా రెండు ప్రతిపాదనలు వున్నట్లు కూడా ముఖ్యమంత్రి చెప్పారు. రుణ మాఫీకి సంబంధించిన సొమ్మును బ్యాంకర్లకు విడతల వారిగా చెల్లిస్తామని, బ్యాంకర్లు రైతులకు కొత్తగా రుణాలివ్వాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. రైతులకు బాండ్లు ఇచ్చే విషయాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. రైతులకు రుణ మాఫీ చేయడం నూటికి నూరు శాతం ఖచ్చితంగా జరుగుతుందని, అయితే ఏ పద్దతిలో రుణ మాఫీ చేయాలన్నదే తేలాలన్నారు.

పంట రుణ మాఫీకి సంబంధించి విధి విధానాలు రూపొందించడానికి ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉప సంఘం సంబంధిత అధికారులతో మంగళవారం సమావేశం కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి ఢిల్లీ పర్యటనలో వున్నందున మరో మంత్రి టి.హరీష్‌రావు నేతృత్వంలో బుధవారం ఈ సమావేశం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో పాటు బ్యాంకర్లు కూడా సమావేశంలో పాల్గొని రుణ మాఫీ విధి విధానాలపై చర్చించాలని సిఎం కోరారు. నాలుగైదు రోజుల్లోనే రుణ మాఫీ విధి విధానాలను ఖరారు చేయాలని సిఎం ఆదేశించారు.

సమావేశంలో ఉప ముఖ్యమంత్రి డా.టి.రాజయ్య, ఆర్థిక శాఖ మంత్రి ఈటేల రాజేందర్, నీటి పారుదల శాఖ మంత్రి టి.హరీష్‌రావు, రాజ్యసభ సభ్యుడు కే.కేశవరావు, ఎమ్మెల్యే ఏనుగు రవిందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ, సిఎంఓ ముఖ్య కార్యదర్శి ఎస్.నర్సింగ్‌రావు, లీడ్ బ్యాంక్ ఛైర్మన్ శంతన్ ముఖర్జి, ఆంధ్రాబ్యాంకు సిఎండి సివిఆర్ రాజేంద్రన్, ఎస్‌బిఐ సిజిఎం. సిఆర్.శశికుమార్, ఆర్థిక శాఖ కార్యదర్శులు నాగిరెడ్డి, రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి పూనం మాలకొండయ్యతదితరులు పాల్గొన్నారు.

---------------------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం